క్లుప్తంగా

వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూ



అభ్యర్థిని ఇంటర్వ్యూ చేస్తున్న ఎంపీడీఓ

రేగిడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామ వలంటీర్ల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో తునివాడలో 1, వావిలవలసలో 1 పోస్టు ఖాళీ ఉండగా, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంపీడీఓ జి.కాశీవిశ్వనాథరావు ఇంటర్వ్యూ చేశారు. ఎంపికైన వారికి త్వరలో సమాచారం అందిస్తామన్నారు.

అంగన్‌వాడీల పనితీరు మెరుగుపడాలి



ఉంగరాడ అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న ఏసీడీపీఓ

రేగిడి: అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడాలని ఏసీడీపీఓ సిమ్మాలమ్మ సూచించారు. మండలంలోని ఉంగరాడ, అంబకండి, వండానపేట తదితర గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం ఆమె పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. వైఎస్సార్ పోషణ కిట్లు పంపిణీ, కేంద్రాల నిర్వహణపై వివరాలు సేకరించారు. కేంద్రాల పరిధిలో బాలింతలు, గర్భిణుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని సూచించారు.

'వైఎస్సార్ కల్యాణమస్తు'ను సద్వినియోగం చేసుకోవాలి



నగదు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్, తదితరులు

బొబ్బిలి: పేద, బడుగు బలహీనవర్గాల పిల్లల వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ కల్యాణమస్తు పేరుతో అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీ కృష్ణారావు అన్నారు. పట్టణంలోని పదో వార్డులో నివాసముంటున్న లబ్ధిదారు గొల్లపల్లి రమణ, పద్మల కుమార్తె ప్రమీలకు వైఎస్సార్ కల్యాణమస్తు పథకం కింద మంజూరైన రూ. లక్ష నగదును శనివారం అందజేశారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ తుట్ట తిరుపతిరావు, సచివాలయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామదేవత ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

రాజాం: మండలంలో పెనుబాక గ్రామంలో అసిరితల్లి అమ్మవారి పండగ మహోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే కంబాల జోగులు శనివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. అనంతరం జెడ్పీటీసీ బండి నర్సింహులు మీడియాతో మాట్లాడారు. ఈ నెల 22 నుంచి ఈ ఉత్సవాలు ప్రారంభం కాగా, ఆదివారం నుంచి ప్రధాన ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- డాక్టర్ దీక్షితారాణి



చిన్నారులకు ఆరోగ్య తనిఖీలు చేస్తున్న డాక్టర్ దీక్షితారాణి

తెర్లాం: వేసవి ఎండల నేపథ్యంలో చిన్నారులు వడదెబ్బకు గురికాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి దీక్షితారాణి అన్నారు. శనివారం స్థానిక ఐదో అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్త వై.శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ పిల్లలకు వైద్య తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ, చిన్నారులను వీలైనంతవరకు చల్లని ప్రదేశాల్లో ఉంచాలన్నారు. నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం ఎక్కువగా ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో తెర్లాం విలేజ్ క్లినిక్ ఎంఎల్‌హెచ్‌పీ వై.శ్రీదేవి, అంగన్‌వాడీ కార్యకర్త వై.శ్రీదేవి, హెల్పర్ ఎం.రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీకి సత్కారం



డీఎస్పీని సత్కరిస్తున్న బీకే రాజేశ్వరి, తదితరులు

బొబ్బిలి: డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పుల్లూరు శ్రీధర్‌ను బ్రహ్మకుమారీస్ రాజయోగ సేవా కేంద్ర సభ్యులు శనివారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కేంద్రం ఇన్‌చార్జ్ బీకే రాజేశ్వరి, లక్ష్మి, భ్రమరాంబ, శ్రీదేవి, నిరంజన్, రామ్మూర్తి, మల్లికార్జునరావు, చప్ప జగన్నాథం, గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

వారి సేవలు అమోఘం..

దళారుల ప్రమేయం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందడానికి కారణం వలంటీర్లు. ఒకటో తేదీ వేకువజామున ఇంటి వద్దే పింఛన్లు అందుతున్నాయంటే వలంటీర్ల చిత్తశుద్ధే కారణం. ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా మేమున్నాం అంటూ ముందుకు వచ్చేది వలంటీర్లే.. గ్రామ స్వరాజ్యం సాధించడానికి ముఖ్యమంత్రి తీసుకువచ్చిన సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా మారాయి. కేవలం గౌరవ వేతనం తీసుకుని ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ వలంటీర్లు అందిస్తున్న సేవలను అటు ప్రజలు, ఇటు అధికారులు కొనియాడుతున్నారు. ఈ క్రమంలో సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులతో ప్రభుత్వం వలంటీర్లను సన్మానిస్తోంది. ఇందులో భాగంగా బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లో పలువురు వలంటీర్లను శనివారం సత్కరించారు.

– బొబ్బిలి/రాజాం నెట్‌వర్క్



రామభద్రపురం: బూసాయివలస సచివాలయంలో వలంటీర్లను సత్కరిస్తున్న కార్యదర్శి పి. పార్థసారథి, తదితరులు



బాడంగి : బొత్సవానివలసలో వలంటీర్లను సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



రాజాం: పొగిరిలో వలంటీర్లను సత్కరిస్తున్న సర్పంచ్ కృష్ణవేణి, తదితరులు



సంతకవిటి: మిర్తివలసలో సత్కారాలు పొందిన వలంటీర్లతో ప్రజాప్రతినిధులు



బొబ్బిలి: వలంటీర్లను సత్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీ కృష్ణారావు, మండల జనార్దనరావు తదితరులు



రాజాం సిటీ: కొత్తవలసలో వలంటీర్‌ను సత్కరిస్తున్న మున్సిపల్ మేనేజర్ ఎంవీ నాగరాజు



రేగిడి: ఖండ్యాంలో వలంటీర్లను సత్కరిస్తున్న ఎంపీడీఓ కాశీవిశ్వనాథరావు, ప్రజాప్రతినిధులు



వంగర: కొప్పరవలసలో వలంటీర్‌కు ప్రశంసాపత్రం అందిస్తున్న సర్పంచ్ సాదెం శ్రీరాంమూర్తి, తదితరులు

ప్రజారంజక పాలనే సీఎం జగన్ లక్ష్యం



లబ్ధిదారునికి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

- ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాం: ప్రజారంజక పాలనే ప్రధాన ఆశయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. పట్టణంలోని గాయత్రీకాలనీలో శనివారం నిర్వహించిన 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఒక్కో కుటుంబానికి అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పార్టీలు, కుల, మత, రాజకీయాలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ పథకాలు అందజేస్తున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చారని గుర్తుచేశారు. సంక్షేమ పాలనలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. ప్రజా సంక్షేమాన్ని ఓర్వలేక టీడీపీ నాయకులు ప్రభుత్వంపై కుయుక్తులు పన్నుతున్నారని, ప్రజలు వారి మాటలు నమ్మి వారికి ఓట్లు వేస్తే ఈ సంక్షేమ పథకాలన్నీ కనుమరుగవుతాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ కంబాల సందీప్, రాజాం పట్టణ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, రూరల్ కన్వీనర్ లావేటి రాజగోపాలనాయుడు, వంగర మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, స్థానిక నాయకులు కలమట శంకర్, అల్లాడ శ్రీను, జి.కృష్ణ, చెక్కా రాజేష్, గణేష్, బొల్లా లలితకుమారి, కోల్ల రమ్య తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- ప్రత్యేక అధికారి గోవిందరావు



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి గోవిందరావు

రామభద్రపురం: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ప్రత్యేక అధికారి గోవిందరావు అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశపు భవనంలో మండల స్థాయి అధికారులతో కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలాల్లోని అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో చురుగ్గా వ్యవహరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించడంతో పాటు మండల కార్యాలయంలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాలకు, కన్వర్జెన్సీ సమావేశాలకు గైర్హాజరవుతున్న పంచాయతీ ఈఓ సుప్రియకు నోటీస్ ఇవ్వాలని ఎంపీడీఓ రమామణిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమామణి పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



లబ్ధిదారికి బుక్‌లెట్ అందిస్తున్న బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

- ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

తెర్లాం: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో లబ్ధిదారులకు సుమారు మూడు లక్షల కోట్ల రూపాయలను అందజేశామన్నారు. మండలంలోని నందిగాంలో రెండోరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, తదితరులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ, బుక్‌లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో ఏ ముఖ్యమంత్రీ అమలు చేయనన్ని సంక్షేమ పథకాలను సీఎం జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని చెప్పారు. సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగనన్న పాలన సాగిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శంబంగి వేణుగోపాలనాయుడు, చేపేన సత్యనారాయణ, రమాదేవి అప్పలరాజు, నర్సుపల్లి బాబ్జీరావు, ఆర్నిపల్లి గంగ గౌరీశంకరరావు, అల్లు గౌరి లక్ష్మణరావు, తెంటు సత్యంనాయుడు, జి.మృత్యుంజయరావు, ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ జి.సత్యనారాయణ, ఈఓపీఆర్‌డీ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

త్వరగా పూర్తి చేయండి

- ఎమ్మెల్యే శంబంగి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు

బొబ్బిలి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మండలంలోని రామందొరవలసలో నిర్మిస్తున్న ఇళ్లను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బిల్లులు త్వరితగతిన మంజూరవుతుండడంతో లబ్ధిదారులు ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదన్నారు. నిర్మాణాలకు సంబంధించి ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీ కృష్ణారావు, తదితరులున్నారు.

మాజీ ప్రధాని నెహ్రూకు ఘన నివాళులు



నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు

బొబ్బిలి: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మువ్వల శ్రీనివాసరావు, రాజాన అప్పలనాయుడు, మండపాక శ్రీనివాసరావు, కెలెఫ్, జి. పోలీసు, తదితరులున్నారు.

దివ్యాంగుల సంక్షేమ కమిటీలు ఏర్పాటు చేయాలి



ఎమ్మెల్యే జోగులకు వినతిపత్రం అందిస్తున్న దివ్యాంగుల సంక్షేమ సంఘం సభ్యులు

రాజాం: నియోజకవర్గంతో పాటు మండలాల వారీగా దివ్యాంగుల కమిటీలు ఏర్పాటు చేయాలని నియోజకవర్గ దివ్యాంగుల సంక్షేమ సంఘం ఎమ్మెల్యే కంబాల జోగులను కోరింది. ఆ కమిటీ సభ్యులు శనివారం రాజాంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందించారు. అలాగే దివ్యాంగులకు జీవనోపాధి నిమిత్తం రాయితీపై రుణాలు మంజూరు చేయాలని, అర్హత ఉన్నవారికి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. దివ్యాంగుల సమస్యలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావుకు వినతిపత్రం అందజేశారు.

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం



మాట్లాడుతున్న సీఐ తిరుమలరావు

రామభద్రపురం: గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలని సీఐ తిరుమలరావు అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గ్రామ మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని మరింత చేరువ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సైలు అప్పారావు, చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

తెర్లాం: గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా పోలీసులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సీఐ తిరుమలరావు అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో సచివాలయ మహిళా పోలీసులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణ, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో, చిన్నారులు, మహిళలకు రక్షణ కల్పించడంలో సచివాలయ మహిళా పోలీసులు కీలకపాత్ర పోషించాలన్నారు.

జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు చదవాలి

తెర్లాం: వేసవి సెలవుల్లో విద్యార్థులు ఎక్కువగా జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు చదవాలని స్థానిక శాఖా గ్రంథాలయం లైబ్రేరియన్ సీహెచ్ కృష్ణమూర్తి అన్నారు. వేసవి విజ్ఞానశిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు దేశ నాయకుల జీవిత చరిత్రల పుస్తకాలు, కవులు, మేధావుల జీవిత చరిత్ర పుస్తకాలతో పాటు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను చదివించే కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి సెలవుల్లో విద్యార్థులకు పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

బొబ్బిలి: విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం ఆదివారం కూడా బిల్లులు చెల్లించుకునే వెసులుబాటు కల్పించినట్లు ఈపీడీసీఎల్ ఈఈ పూడి హరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బొబ్బిలి డివిజన్ పరిధిలోని అన్ని మండలాల వినియోగదారులు పట్టణంలోని ఎలక్ట్రికల్ రెవెన్యూ కార్యాలయం, వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఉన్న ఎలక్ట్రికల్ బంక్ ప్రాంతాల్లో బిల్లులు చెల్లించుకోవచ్చని పేర్కొన్నారు.

12 మద్యం సీసాలు స్వాధీనం

వంగర: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మగ్గూరు గ్రామానికి చెందిన జి.రామును అరెస్టు చేసినట్లు ఎస్సై ఆర్.జనార్దనరావు శనివారం తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు తనిఖీలు చేపట్టగా.. నిందితుడి వద్ద 12 మద్యం సీసాలు లభ్యమైనట్లు చెప్పారు. వాటిని స్వాధీనం చేసుకోవడంతో పాటు అతనిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు చెప్పారు.

సమన్వయంతో పనిచేయాలి

రాజాం సిటీ: మండలంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రత్యేకాధికారి సుధాకర్ అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని గ్రామాల్లోని మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు ముందుండాలని అన్నారు. అనంతరం కంచరాం వద్ద మున్సిపాలిటీకి సంబంధించిన జగనన్న లేఅవుట్‌ను పరిశీలించి ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కమిషనర్ ఎంవీ నాగరాజు, ఎంపీడీఓ బాసూరి శంకరరావు, ఈఓపీఆర్‌డీ వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి కాలువల్లో పూడికల తొలగింపు

రేగిడి: మండలంలో ఉపాధిహామీ పనులు జోరుగా సాగుతున్నాయి. రైతులకు ఉపయోగపడేలా సాగునీటి కాలువల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పనులు చేపడుతున్నట్లు ఏపీఓ హరనాథరావు తెలిపారు. ప్రస్తుతం అన్ని పంచాయతీల్లో ఉపాధిహామీ వేతనదారులతో సాగునీటి కాలువల్లో పూడికల తొలగింపు పనులు చేపడుతున్నట్లు చెప్పారు.

పనితీరు మెరుగుపరుచుకోవాలి

బొబ్బిలి: మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ పనితీరు మెరుగుపరుచుకోవాలని, లేనిపక్షంలో సస్పెన్షన్లు తప్పవని ఎంపీడీఓ అల్లు భాస్కరరావు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఎంపీపీ ప్రతినిధి శంబంగి వేణుగోపాలనాయుడు మాట్లాడుతూ, వేతనదారుల నుంచి ఫీల్డ్ అసిస్టెంట్లు డబ్బులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. పనితీరు మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలుంటాయని చెప్పారు.

హెల్మెట్ తప్పనిసరి



వంగర: హెల్మెట్ ధరించి బైక్ నడుపుతున్న పోలీసులు



రేగిడి: వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై శ్రీనివాసరావు

వంగర, రేగిడి: ద్విచక్రవాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై ఆర్.జనార్దనరావు అన్నారు. ఈ మేరకు వంగర నుంచి మగ్గూరు జంక్షన్ వరకు శనివారం అవగాహన ర్యాలీ చేపట్టారు. వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, మద్యంతాగి వాహనం నడపరాదని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అతిక్రమించేవారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. రేగిడి మండలం మజ్జిరాముడుపేట కూడలి వద్ద ఎస్సై ఇ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు.

హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

బొబ్బిలి: ద్విచక్ర వాహనచోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్సై పి. జ్ఞానప్రసాద్ అన్నారు. పట్టణంలోని ముఖ్య కూడళ్ల వద్ద శనివారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిబంధనల మేరకు వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ ఎస్సై జి. పోలినాయుడు, పలువురు పోలీసులు, స్థానికులు పాల్గొన్నారు.

తప్పనిసరి..

తెర్లాం: ద్విచక్ర వాహనచోదకులంతా తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని బొబ్బిలి రూరల్ సీఐ తిరుమలరావు అన్నారు. తెర్లాం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎస్ఐ ఆర్.రమేష్ ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం తప్పుతుందన్నారు.

ఏపీఓను సస్పెండ్ చేయాలి



ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న సీపీఐ నాయకులు

బొబ్బిలి: మండలంలోని దిబ్బగుడ్డివలస ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవిని సస్పెండ్ చేసిన అధికారులు అసలు సూత్రధారి అయిన ఏపీఓ జనార్దనరావును సస్పెండ్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ అల్లు భాస్కరరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కోట అప్పన్న, మండంగి ఎండుదొర, రాకోటి నాగమ్మ, బి. రవికుమార్, గర్బాపు రమేష్, అరసాడ బాలరాజు, జీరా, కన్నయ్య, శంకర రావు, శ్రీను పాల్గొన్నారు.